మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# బోగస్ మాటలు కాదు.. బోనస్ ఎక్కడ..?

- 15రోజులుగా రోడ్లపైనే రైతులు..
- తాలు, తేమ పేరుతో ఇబ్బంది పెట్టడం సరికాదు
- ఉచిత బస్సు ప్రయాణంతో గ్రామీణులు, పేదలకు ఇబ్బందులు
- మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ




మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 11, ప్రభాతవార్తః కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, ఉచిత ఆర్టీసీ పేద, గ్రామీణ ప్రజలకు శాపంగా మారిందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ పిలుపు మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలనకు వెళ్తే రైతుల నానా ఇబ్బందులు పడుతున్నారని, తరుగు, తేమ పేరుతో రైతులను సర్కార్ ముంచుతుందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో రైతులు 15 రోజులుగారోడ్ల మీదనే ఉన్నారు.. ధాన్యంలో తేమ ఉన్నది, తూర్పు పట్టాలి అని అధికారులు కండిషన్స్ పెడుతున్నారని రైతులు చెప్తున్నారని, ఏ సెంటర్లో ఈ మిల్లులకు కేటాయించారో అక్కడే గ్రేడింగ్ చేయించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడ అధికారులు చేసినా, మిల్లర్లకు వెళ్లాక ఆపేస్తున్నారని చెప్పారు. పలు కారణాలతో ప్రతి క్వింటాకు రెండున్నర కిలోలు తరుగు తీసేసిన మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని,, ఈ విషయాలను కలెక్టర్ ప్రత్యక్షంగా గుర్తించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ప్రతి బస్తాకు నిర్ణీత మోతాదులో తరుగు తీస్తున్నారని, ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బంది పెడితే ఊరుకోమని తేల్చి చెప్పారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు రూ.500 బోనస్ అన్నారు.. ఇప్పుడు సన్నాలకు మాత్రమే అంటున్నారని, అన్ కండిషనల్‌గా బోనస్ ఇచ్చినప్పుడే హామీ అమలు చేసినట్లని, లేకుంటే రైతులను మోసం చేసినట్లే అని స్పష్టం చేశారు. ఇలాంటి బోగస్ మాటలు సీఎం రేవంత్ మానుకోవాలని హితవు పలికారు. ప్రతి కొనుగోలు కేంద్రాల్లో గోనే సంచులు అందుబాటులో ఉంచాలని, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులలకు గురిచేస్తే ఊరుకోమని చెప్పారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఉచిత బస్సు హామీ పేదలకు, గ్రామీణ ప్రజలకు శాపంగా మారిందన్నారు. ఉచిత బస్సు పేరుతో ఉన్న బస్సులు తగ్గిస్తే ఆ హామీ నెరవేర్చినట్లా.. అని ప్రశ్నించారు. వితంతులకు కొత్త పెన్షన్ ఇవ్వలేదని, రైతు రుణమాఫీ సగం మందికి కూడా చేయలేదని, 45లక్షల మందికి రుణమాఫీ చేస్తాం అన్నోళ్లు.. 22లక్షల కోట్లు చేస్తే అమలు చేసినట్లేనా అని ప్రశ్నించారు. డిసెంబర్ 9 దగ్గరికొస్తుంది.. హామీల సంగతి ఏమిటి.. మిరిచ్చిన ఇందిరమ్మ ఇళ్ల హామీ ఏమైంది.. ఆయుష్మాన్ భారత్‌లో మీ వాటా ఎంత..? అని ఘాటుగా స్పందించారు. ఏ ఒక్క హామీ అమలు చేయకలేక ఇతర రాష్ట్రాల్లోకెల్లి అబద్దాలా ..? ఇదేనా మీ తెలంగాణ మోడల్.. మీరు మోసం చేసి మా ప్రధాని గురించి మాట్లాడతారా.. అని ఫైర్ అయ్యారు. పాడి రైతులకు వెంటనే బకాయిలు చెల్లించాలని, పాడి రైతుల పొట్ట కొట్టొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి :కలెక్టర్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి నవంబరు 11 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, జడ్పీ సీఈఓ యాదయ్యలతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 10వ జోనల్ ఆటల పోటీలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లేల చిన్నారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నా రెడ్డి

**గోపాల్ పేట నవంబరు 11 ప్రభాతవార్త :** గోపాల్ పేట మండలంలో బుద్ధారం గండిలో ఉన్న బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో 10వ జోనల్ ఆటల పోటీలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లేల చిన్నారెడ్డి కాగడా వెలిగించి ఆటల పోటీలు ప్రారంభించారు. ప్రిన్సిపల్ ఆరోగ్య మాట్లాడుతూ ఈ స్కూల్ కు పునాది రాయి 2014 వ సంవత్స రంలో వేసి,మూడు సంవత్సరాలలో ఇంత అందమైన భవనాలు పూర్తి చేసినటు వంటి గొప్పవ్యక్తి చిన్నారెడ్డి అని కొనియాడారు.ఈసందర్భంగా చిన్నారెడ్డి మాట్లా డుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలు కూడా జీవితంలో మనిషికి ఎంతో ముఖ్యమని,ఆటలలో బాగా రాణించి మనరాష్ట్రానికి,దేశానికి మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.అలాగే ఈస్కూల్‌కు ఇంకో 5ఎకరాల భూమిని ప్రభుత్వం ద్వారా వచ్చేటట్లు చేస్తానని చెప్పారు.మన సిఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కస్మోటిక్ చార్జీలు పెంచినారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్,సింగిల్ విండో ఛైర్మెన్ రఘు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ,ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీల రెడ్డి,గోపాల్ పేట మండలం ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి,బుద్ధారం మాజీ సర్పంచ్ జంప్ల నాయక్, గోపాల్ పేట టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ,అచ్యుత రామ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బుద్ధారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలి




పజావాణి దరఖస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల,నవంబరు 11 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వారి సమ స్యలపై 38 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగ రావులతో కలసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా వాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొసం దూర ప్రాంతాల నుండి నమ్మ కంతో వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అర్హతల మేరకు వెంటనే పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యావేత్త,స్వాతంత్ర్య సమరయోధుడు డా.మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

**నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్,సంచిత్ గంగ్వార్**




ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది

**వనపర్తి ప్రతినిధి నవంబరు 11 ప్రభాతవార్త:** విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జీవితం అందరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆజాద్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతరత్న కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేస్తూ రూపొందించిన విద్యావిధానం దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిందని చెప్పారు. సమైక్యతా వాది ఆజాద్ మతసామరస్యాన్ని ఆచరించి చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ ఛైర్మన్ పుట్టపాకల మహేష్, సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్రంలో బండ్ల రాజశేఖర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న గద్వాల పోలీసులు

**గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలింపు**



సీడ్ ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

**గద్వాల, నవంబరు 11 ప్రభాతవార్త :** మల్దకల్ మండలం, బిజ్వారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి గత నెల 24వ తేదీన ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. వడ్డే రాజేశ్వరి మైనర్ బాలిక ఆత్మహత్యకు కారణమైన ప్రధాన నిందితుడైన బండ్ల రాజశేఖర్ రెడ్డిని సోమవారం రోజు పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన అనంతరం గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..గత నెలలో మైనర్ బాలిక రాజేశ్వరి ఆత్మహత్యకు కారణమైన ప్రధాన నిందితుడైన బండ్ల రాజశేఖర్ రెడ్డిని సోమవారం రోజు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాలో అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. అరెస్ట్ చేసిన అనంతరం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్ష అనంతరం గద్వాల కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డే రాజేశ్వరి మృతికి కారణమైన ప్రధాన నిందితుడిగా ఉన్నటువంటి బండ రాజశేఖర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు 16 రోజుల ఉత్కంటకు తెరపడింది.

## జాతీయ స్థాయిలో విశేషంగా రాణించాలి : జిల్లా కలెక్టర్



విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**మక్తల్,నవంబరు 11 ప్రభాతవార్త :** మారుమూల ప్రాంతం నుంచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం గర్వకారణమని ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలోనూ విశేషంగా రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకాంక్షించారు. మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఖోఖో క్రీడాకారిణి శశిరేఖను, జాతీయ స్థాయి కరాటే క్రీడల్లో రజత పతకం సాధించిన రుక్సానా బేగంను సోమవారం జిల్లా కేంద్రంలోని తన ఛాంబర్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డిఇఓ అబ్దుల్ ఘని, ఏఎంఓ విద్యాసాగర్, ఎస్‌ఓ శ్రీనివాసులు, పాఠశాల జిహెచ్‌ఎం వెంకటయ్యగౌడ్, పిడి బి.రూప,కరాటే మాస్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో పులకరించిన కురుమతి గిరులు

**శ్రీ కురుమూర్తి కొండకు భక్తుల తాకిడి.. యాత్రికులతో దుకాణాల వద్ద సందడి**



శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

**చిన్నచింతకుంట,నవంబరు 11 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తీక రెండవ సోమవారం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కొండ దిగువ నుంచి క్యూలైన్లలో నిల్చుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొండ దిగువన మట్టి కొత్తకుండలో పచ్చిపులుసు పరమాన్నంతో నైవేద్యం సమర్పించి కురుమయ్య సల్లంగా చూడవయ్యా అంటూ భక్తులు స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి తడిదుస్తులతో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.

**యాత్రికులతో దుకాణాల వద్ద సందడి...**

జాతర మైదానంలోని దుకాణాల వద్ద యాత్రికులతో సందడిగా మారింది. మిఠాయి లేడీస్ ఫ్యాన్సీ చిన్నారుల ఆట వస్తువులు ఇత్తడి, స్టీల్ వంట సామాగ్రి మహిళల మట్టి గాజుల దుకాణాలలో యాత్రికుల కొనుగోళ్లతో కిక్కిరిసిపోయాయి.

## దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 11 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్య క్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్,మోహన్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**జిల్లా అధికారుల సమన్వయ సమావేశం...**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత సమయంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆయా శాఖలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ తండాలలో, మన్యంకొండ, కురుమూర్తి స్వామి దేవాలయం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ సమీక్షించి సూచనలు చేశారు. మండల ప్రత్యేక అధికారులు ఎన్యుమరేటర్‌లు చేస్తున్న సర్వే క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేనూ క్రీడాకారిణినే..

- క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి
- 10వ జోనల్ స్పోర్ట్స్‌మీట్‌లో ఎంపీ అరుణ



క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎంపి డికె.అరుణ

**జడ్చర్ల, నవంబర్ 11, ప్రభాతవార్త:** తాను చిన్నతనంలో మంచి క్రిడాకారిణినే అని, క్రీడాల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని ఎంపీ డీకే అరుణ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని చిట్టిబోయినపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ డీకే అరుణ జ్యోతి ప్రజ్వలన చేసి,జెండా ఎగురవేసి స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా ఎంపీ క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. సోమవారం నుంచి ఈనెల స్పోర్ట్స్ మీట్ జరగనున్నది. ఎంపీ వాలీబాల్ ఆడి అందరినీ ఉత్సాహపర్చారు. గురుకుల విద్యార్థినుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి. క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసాన్నిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి దశ ఎన్నటికీ మర్చిపోలేదని, స్కూల్ లైఫ్‌లో జరిగిన విషయాలన్నీ తీపి జ్ఞాపకాలుగా గుర్తుండిపోతాయన్నారు.

## భారత జాతి గర్వించదగ్గ నాయకుడు

**మౌలానా అబుల్ కలాం ఆజాద్**

**జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్‌బ్యూరో,నవంబరు11 ప్రభాతవార్త:** భారతజాతి గర్వించదగ్గ నాయకుడు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా,భారత విద్యావ్యవస్థను – మిగతా4లో..



అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు

## పకడ్బందీగా సర్వే చేయాలి

**ఎన్యుమరేటర్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తిప్రతినిధి నవంబరు11 ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో ఏ ఒక్క ఇంటిని వదిలి పెట్టకుండా పకడ్బందీగా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరం నుండి తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. ఏ ఒక్క ఇంటిని వదల కుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వేచే యాలని సూచించారు.ఎన్నిఇళ్ళు సర్వే పూర్తిచేశారు అనే వివరాలు ప్రతిరోజు సాయంత్రం5.30లోపు స్ప్రెడ్ షీట్‌లో నమోదు చేయాల ని సూచించారు. సర్వే నిర్ణీత గడువులో పూర్తిచేయాల్సి ఉంటుందని అందువల్ల ఎవరైనా ఎన్యుమరేటర్ ఒక రోజు రాని పక్షంలో అతని స్థానంలో రిజర్వులో ఉన్న ఎన్యుమరేటర్‌ను పంపించి సర్వే చేయిం చాలని ఆదేశించారు. కుటుంబ వివరాలు పూర్తి చేసిన ఫారం ఎవరి చేతికి ఇవ్వరాదని, ఫోటో తీసుకోవడం, లేదా కిరాక్స్ తీసుకోవడం వంటివి చేయరాదని వాటిని చాల జాగ్రత్తగా ఎంపీడీఓ కస్టడీలో ఉంచాల్సి ఉంటుందని ఆదేశించారు. ఎవరైనా ఎన్యుమరేటర్ నిబం ధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వనప ర్తి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్దేశించిన సమయానికి విజయ వంతంగా ప్రారంభించినందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు.అదనపు కలెక్టర్ లోకల్‌బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పి సి.ఈ.ఓ యాదయ్య,మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు వి.సి.లో పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో చేపలు వదిలిన ఎమ్మెల్యే



చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర,నవంబరు 11 ప్రభాతవార్త :** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు, దేవరకద్ర పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లలను వదిలారు. చేప పిల్లలు వదిలే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హాజరై సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి చేప పిల్లలనువదిలారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 39 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో అందజేశామని తెలిపారు.గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేస్తుందన్నారు. త్వరలోనే అజిలాపూర్ లిఫ్ట్, చౌదర్‌పల్లి లిఫ్ట్‌లను పూర్తి చేసి రైతాంగానికి నీరందిస్తామని అదేవిధంగా కోయిల్‌సాగర్ ఆయకట్టు కింద రైతాంగానికి రెండో పంటకు నీరందిస్తామనిపేర్కొన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు వరి కొనుగోలు కేంద్రాలపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని, మద్దతు ధర చెల్లించిన 24 గంటలలోపు రూ.500ల బోనస్‌ను వేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన రూ. 20 వేల కోట్ల నిధులు కూడా సమీకరించామని, రైతులు దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని అన్నారు.

## పెబ్బేరు సంతను కాపాడుకోవడమే మా లక్ష్యం

**భారీ బైక్ ర్యాలీ చేసి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన పరిరక్షణ సమితి**

**పెబ్బేరు నవంబరు 11 ప్రభాతవార్త** :పెబ్బేర్ పట్టణంలో గత రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్న పెబ్బేరు సంత వివాదం రోజురోజుకు కొనసాగుతూనే ఉన్నది అందులో భాగంగానే వేణుగోపాల స్వామి ఆలయ సమితి , పెబ్బేరు సంత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజు 30 ఎకరాల 19 కుంటలు పొలాన్ని కాపాడుకోవడానికి బైక్ ర్యాలీ చేసి ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆ భూమికి ఎలాంటి రిజిస్ట్రేషన్లు గానీ చేయ డానికి అంగీకరించొద్దని పెబ్బేర్ సంత పరిరక్షణ సమితి వారు ఎమ్మార్వో సూచించారు. సొంతం గా ఎలాంటి అన్యాయం జరిగిన తర్వలో అసెంబ్లీని ముట్టడిస్తామని సొంత పరిరక్షణ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ పెబ్బేరు సంత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



ఎమ్మార్వో కు వినతిపత్రం ఇస్తున్న సంత పరిరక్షణ సమితి సభ్యులు

## ఆత్మకూరులో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు నవంబరు 11 ప్రభాతవార్త** : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం రోజు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తాలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిదాయకంగా తీసుకొని ఉన్నత విద్యా అవకాశాలు పెంపొందించుకోవాలని వారు సూచించారు దేశానికి విశ్వవిద్యాలయాలను పరిచయం చేసిన వ్యక్తిగా వారు కొనియాడారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో పలుమార్పులు చేస్తూ స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం అందులో భాగంగానే కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాసులు ,ఎన్ఎస్యు నాయకులు జుబేర్ ,ఇమ్రాన్ తదితరుల తో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరులో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**ఆత్మకూరు సిఐ, శివకుమార్**

**అమరచింత నవంబరు 11 ప్రభాతవార్త** : విద్యార్థులు, ప్రజలు సైబర్ నేరాలతో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూర్ సిఐ, శివకుమార్ కోరారు. సోమవారం అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. అలాగే మైనర్లకు తల్లిదండ్రులు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేలో గుర్తుతెలియని వ్యక్తులు ఆధార్ కార్డు నెంబర్ పాన్ కార్డు నెంబర్ ఓటిపి అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. గ్రామాలలో దొంగతనాల నియంత్రణకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, సురేష్ ఎంఈఓ భాస్కర్ సింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటన్న గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ శివకుమార్

## డయాలసిస్ సెంటర్

## ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

**మక్తల్ టౌన్,నవంబరు 11 ప్రభాతవార్త** : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డయాలసిస్ సెంటర్ లేని కారణంగా నియోజకవర్గం పరిధిలో ఉన్న బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేస్తూ వెంటనే మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రి అందజేశారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడమనేది అత్యవసరమైన విషయమని వెంటనే దీనిని స్టేట్ హెల్త్ సెక్రెటరీకి పంపి మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శ్రీహరి, తేజ, వర్ధన్, రామ్‌చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## పొగాకు వాడకాన్ని నిషేధించాలి

**బిజినపల్లి,నవంబరు 11 ప్రభాతవార్త** : పొగాకు వాడకాన్ని నిషేధించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి పి. రమేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆర్టీసి బస్టాండ్‌లో కళాజాత బృందంచే పొగాకు వాడకం, వాటి ఉత్పత్తుల వినియోగంపై కలిగే దుష్పరిణామాలపై సోమవారం ప్రజా అవగాహన కల్పించారు. జాతీయ పొగాకు నివారణ కార్యక్రమంలో భాగంగా యువత పలువురు జర్దా, పాన్ మసాలా, గుట్కా, కొకైను పొగత్రాగడం, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల ఆర్థిక, శారీరక, ఆరోగ్యపరమైన నష్టాలను, ప్రాణాపాయ పరిస్థితులను సమాజంలో చిన్నచూపుకు గురి కావడం లాంటి నష్టాలు జరగడమే కాక దేశానికి కూడా యువతలో కలిగే ఈ పరిణామాల వల్ల దేశ అభివృద్ధి కూడా కుంటుపడుతుందని కళాజాత బృందంచే ప్రదర్శనలో తెలియజెప్పారు. పొగాకు ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల నోటి కేన్సర్, ఊపిరితిత్తుల కేన్సర్, గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పొగాకు తీసుకోవడం వల్ల మెదడు, గుండె, ఊపిరితిత్తుల్లో రక్త ప్రసరణ తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ తామర, అశోక్, గంగ, ఎఎన్ఎంలు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, కళాజాత బృందం సభ్యులు శివ, గ్రామస్తులు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం

## ఆజాద్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు, తౌఫిక్**

**అమరచింత నవంబరు 11 ప్రభాతవార్త** : దేశ స్వతంత్రం కోసం తోపాటు విద్య అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మహనీయుడు డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అమరచింత మండల అధ్యక్షులు తౌఫిక్ అన్నారు. సోమవారం విద్య వేత్త స్వతంత్ర సమరయోధులు డాక్టర్ మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన జయంతి సందర్భంగా ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో విద్యాభివృద్ధికి మొదటిసారిగా రూపొందించి విద్యను ముందు భాగంలో ఉంచిన గొప్ప మహనీయుడని ఆయన చేసిన సేవల ను కొనియారు. ఈ కార్యక్రమంలో అశు ,అయూబ్ ,మహమూద్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 11 ప్రభాతవార్త**:నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, నిరక్షరాస్యతను తగ్గించడంతోపాటు ఆధునిక సాంకేతిక అక్షరాస్యత దిశగా ప్రజలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక రూపొందించిన ఖిన్యూ ఇండియా లిటంసీ ప్రోగ్రాంఖి (ఎన్ఐఎల్పీఉల్లాస్) కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమ అమలు పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లాలో 27,174 మంది నిరక్షరాస్యులను మొదటి దశలో గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో 10870 మంది పురుషులు 16304 మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారని, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో చదువురాని వారికి కనీస విద్యాబుద్ధులు నేర్పించడం, మారుతున్న కాలానికనుగుణంగా మార్పులు తీసుకురావాలన్నది ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా అధికారులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చదువు చెప్పేందుకు వాలంటీర్ల ఎంపిక, తదితర వాటిపై ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి చదివే పిల్లలు వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి అక్షరాలు నేర్పేలా ప్రోత్సహిస్తారని, మాధ్యమిక, డిగ్రీ, పీజీ విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు, తదితరులు నిరక్షరాస్యులకు విద్య నేర్పించేలా నియమించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సాయంత్రం వేళ, ఆదివారాలు, సెలవు రోజుల్లో గ్రామాల్లో, వార్డుల పరిధిలోని గ్రామపంచాయతీ, రైతువేధిక, అంగన్వాడీ కేంద్రాలు, యువజన, వివిధ సంఘ భవనాలు, పాఠశాలలు తదితర చోట్లలో బోధిస్తారని,వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారని, ప్రభుత్వమే అవసరమైన పాఠ్య, రాత పుస్తకాలు, పెన్నులు తదితర సామగ్రిని సరఫరా చేయనుందని తెలిపారు. నిర్వహణను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వాలంటీర్లు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా ప్రశంసా ధ్రువపత్రాలను అందజేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**వనపర్తి టౌన్ నవంబరు 11 ప్రభాతవార్త:** మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరనీ, అతను ప్రఖ్యాత పండితుడు, ప్రావిణ్యుడు, భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేశారని వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అన్నారు. వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు వనపర్తి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, ఎండి రహీం మాట్లాడుతూ.. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించారని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరని తెలిపారు. ప్రఖ్యాత పండితుడు, కవి. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడనీ, భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖమంత్రిగా పనిచేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, నక్క రాములు, సుమిత్ర ,యాదగిరి ,ఎండి రహీం ,టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ ,లతీఫ్ ,ఆర్ బి గౌడ్, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ,ఎన్ రాజసింహారెడ్డి ,కార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్ ,ఎం ఏ సలీం ,ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదిత్య ,రంజిత్ ,రఘు యాదవ్ ,జాంగిర్ ,బోయ మురళి ,ప్రకాష్ ,ఆర్ జె కిరణ్ ,పి మోహన్ రాజ్, ఎస్ సూపూరు భాస్కర్ ,గండికోట శ్రీను ,ఆర్కే రామకృష్ణ ,అస్లాం జాంగిర్ ,ముచత్ ఇర్ఫాన్ ,సుమీర్ ఖాన్, నబిల్ ,గొర్ల అనిల్ ,ఈరపోగు అంజి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## ఉచిత న్యాయ సేవ సలహాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 11 ప్రభాతవార్త**:ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, కాబట్టి ఈ న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ డి రాజేష్ బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో కలిసి న్యాయ సేవల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచితన్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ, సలహాలను సద్విని యోగం చేసుకోవాలని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 76,523 కేసులను పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో పేద ప్రజలకు అవసరమైన న్యాయం అందించేందుకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను జిల్లా ప్రజలు సద్వినియోగపరచుకొని ఉచిత న్యాయ సేవలు పొందాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ సబిత మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయసేవలు అందించడం, సంక్షేమ చట్టాలు గురించి తెలియజేయడం, లోక్‌అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడం నాల్సా చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. చట్టం, న్యాయం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమేనన్నారు. ప్రతి ఒకరికి ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు అందాలనే ఉద్దేశంతో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లోక్‌అదాలత్‌లు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అనేక కళాశాలలు, పాఠశాలలో విద్యార్థులకు న్యాయ సేవలపై అవగాహన సదస్సులు నిర్వహించామని అనే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు, న్యాయ సేవల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి డి రాజేష్ బాబు

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**

**కొత్తకోట నవంబరు 11 ప్రభాతవార్త** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తకోట మండల పరిధిలో ని మహిళ సంఘాల ఆధ్వర్యంలో అప్పరాల, సంకిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పటు చేసిన కొనుగోలు కేంద్రాలను సీడిసి చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మహిళ సంఘం రైతుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేశామన్నారు. రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తమ ప్రభుత్వం మద్దతు ధర, రైతు భరోసా ఇస్తుందన్నారు. రైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. మద్దతు ధర రూ. 2320, రూ. 2300 మద్దతు ధర పొందాలని అన్నారు, రైతులతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,అంతేకాకుండా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,రాష్ట్రమంతటా కొనుగోలు సాఫీగా సాగాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తదనంతరం దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి ఎక్కడైనా రైతులకు ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న నాయకులు

## నూతన గృహప్రవేశానికి హాజరైన నాయకులు

**పెబ్బేరు నవంబరు 11 ప్రభాతవార్త** : పెబ్బేరు పట్టణములో బి.ఆర్.ఎస్ నాయకులు రామపురం మాజీ సర్పంచ్ గోపాల్ గృహప్రవేశ వేడుకలలో,డబల్ బెడ్ రూమ్ సముదాయంలో బి.ఆర్.ఎస్ కార్యకర్త బజారు.బాలకృష్ణ గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూజలు నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**నిరంజన్ రెడ్డికి దివ్యాంగుడి ఆత్మీయ పలకరింపు**

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం పెబ్బేరు పట్టణములో కార్యకర్త గృహప్రవేశానికి హాజరు కావడానికి వెళుతుండగా వడ్ల మహేశ్వర్ చారి వడివడిగా వచ్చి సార్ మీ హయాములో నేను డబల్ బెడ్ రూమ్ పొందినాను ఫించన్ 4000 తదితర సంక్షేమ పథకాల పొంది చింత లేకుండా హాయిగా ఉన్నాను అని ముఖులిత హస్తాలతో చెమర్చిన కళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. పెబ్బేరు పట్టణ మైనార్టీ నాయకులు మాజిద్ జన్మదినం సందర్భంగా నిరంజన్ రెడ్డి, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మాజీద్ కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో వనం.రాములు, కర్రెస్వామి,పెద్దింటి వెంకటేష్ దిలీప్ రెడ్డి,ఎల్లారెడ్డి, సత్యారెడ్డి, ఆంజనేయులు సాగర్, వేణుగోపాల్ డాక్టర్,రాజశేఖర్,శంకర్ నాయుడు,విశ్వరూపం,వడ్డె రమేష్, మధు అంజి సొప్పరి బీచుపల్లి మన్యం, వడ్డె శీను, నరేష్, శేఖర్ గౌడ్ ,సంతోష్, కె బాలస్వామి ,కౌన్సిలర్స్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి,ఆర్ఎస్పి ప్రవీణ్

## లాల్‌కోటలో అయ్యప్పమాలధారణ



**దేవరకద్ర,నవంబరు 11 ప్రభాతవార్త:** లాల్‌కోటలో సోమవారం అయ్యప్పమాలధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ప్రతి ఏడాది గ్రామంలో అయ్యప్పమాలధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక అయ్యప్పదేవాలయం వద్ద గురుస్వామి వడ్ల గోవర్ధన్‌చారితో భక్తులు అయ్యప్పమాల ధారణ చేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు లాల్‌కోట కెంగూరి అంజన్నయాదవ్,అనంద్‌చారిలతో పాటు దాదాపు 40 మంది మంది అయ్యప్పమాల ధారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.దీంతో స్థానిక అయ్యప్ప దేవాలయం వద్ద పవిత్ర వాతారణంనెలకొంది

## అమరచింతలో మెగా ఉచిత వైద్య శిబిరం


**అమరచింత నవంబరు 11 ప్రభాతవార్త** : స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నేడు అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 11:00 నుంచి సాయంత్రం 4:00 నాలుగు గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నాం. అన్ని జబ్బులకు సంబంధించిన అనుభవజ్ఞులైన వైద్యులచే ఈ వైద్య శిబిరమును నిర్వహిస్తున్నాం. వనపర్తి, ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి డాక్టర్లు వస్తున్నారు. జనరల్ సర్జన్, కంటి వైద్య పరీక్షలు, చిన్నపిల్లల డాక్టర్లు, దంత వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ సంబంధించిన డాక్టర్లు, జనరల్ మెడిసిన్ బిపి, మరియు షుగర్‌కు సంబంధించిన డాక్టర్లచే ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. తప్పకుండా అమరచింత పట్టణంలోని ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరమును వినియోగించుకోవాలని కోరుచున్నాము.

## రూ.1921 ధర పలికిన హంస

**దేవరకద్ర,నవంబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 87 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.1921 పలికింది.అతి తక్కువగా రూ.1889ధర పలికింది.అలాగే 2994 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.2451ధర పలికింది.అలాగే అతి తక్కువగా రూ. 1856 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఇంటింటి సమగ్ర సర్వేలో అధికారులు

## తప్పులు లేకుండా నిర్వహించాలి



**అమరచింత నవంబరు 11 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వేను అధికారులు ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని అమరచింత ఎంపీడీవో శ్రీనివాసులు కోరారు. సోమవారం అమరచింత మండలంలోని మస్తీపూర్ కృష్ణంపల్లి ఈర్ల దీన్నె గ్రామాలలో జరుగుతున్న సమగ్ర సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు కుటుంబ సమగ్ర సర్వేకు మీ దగ్గరకు వచ్చినప్పుడు ఇంటి యజమాని పూర్తి వివరాలను చెప్పాలని ఆయన అన్నారు. ప్రజలందరూ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజావాణి ద్వార భాదితులకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి టౌన్ నవంబరు 11 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10మంది ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమవారం పోలీస్ ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. అందులో 06 భూతగాదాలు, 2 కుటుంబ తగదాలు, 2 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని పోలీస్ సిబ్బంది తెలిపారు.


ఫిర్యాదుదారుల సమస్యలు వింటున్న జిల్లా ఎస్పీ

## సాంప్రదాయ కళలకు పుట్టినిల్లు బాలకేంద్రాలు


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు నారాయణ

**నారాయణపేట టౌన్,నవంబరు11 ప్రభాతవార్త:** సాంప్రదాయ కళలకు పుట్టినిల్లు బాల కేంద్రాలని కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను, ప్రధానోపాధ్యాయులు నారాయణ అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని బాలకేంద్రం వద్ద బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రభుత్వం బాలకేంద్రాలను స్థాపించి సంప్రదాయ కళలను నేర్పిస్తుందన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బృంద, నృత్య పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కళ్యాణిగ్రూప్ శ్రీసాయి ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి అరుణ గ్రూప్‌దయానంద్ విద్యామందిర్,తృతీయ బహుమతి మౌనిక గ్రూప్ వైదిక ఉన్నత పాఠశాల విద్యార్థులుకైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, సంగ నర్సింహులు, వసంత్‌కుమార్, జ్ఞానామృత, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయాలి

**నారాయణపేట టౌన్,నవంబరు 11 ప్రభాతవార్త:** డ్వాక్రా మహిళలకు వడ్డిలేని రుణాలు ఇవ్వాలని నేడు తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని దామరగిద్ద, క్యాతన్‌పల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు వడ్డిలేని రుణాలు ఇవ్వాలని, మహిళలు చెల్లించిన వడ్డీ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఐద్వా మహిళాసంఘం ఆధ్వర్యంలో దామరగిద్ద మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నేడు నిర్వహించే ధర్నాలో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.కరపత్రాలు విడుదల చేసిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి శివకుమార్, జోషి, మహిళా సంఘం నాయకురాలు తుల్జాబాయి, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

## సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

**వెల్దండ, నవంబరు11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి ఖాజా నజీమ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సమగ్ర సర్వే కొనసాగుతుంది. గుండాల, చెదురుపల్లి గ్రామాల్లో చేపడు తున్న సమగ్ర సర్వేను ప్రత్యేకాధికారి ఖాజానజీమ్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి ఖాజానజీమ్ మాట్లాడుతూ సమగ్ర సర్వేకు విచ్చేస్తున్న ఎన్యూ మరేటర్లకు ఎలాంటి అపోహలు లేకుండా తమ వివరాలను అందించి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.


సమగ్ర సర్వే చేపడుతున్న ఎన్యూమరేటర్లు

## దుండగులను శిక్షించాలని పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన

**వెల్దండ, నవంబరు 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంజీ కాలనీ తండాలో ఈ నెల 8వ తేదీన వ్యవసాయ పొలం వద్ద తెల్లవారుజామున రాత్లావత్ రాజు దారుణ హత్యకు గురయ్యాడు. హత్యకు పాల్పడిన దుండుగులను కఠినంగా శిక్షించాలని తండా గిరిజనులు సోమవారం పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. హత్య సంఘటనపై పోలీసులు పలువురు అనుమానితులను విచారిస్తున్నారని ఎంజీ కాలనీ తండాకు చెందిన ఒక వ్యక్తి యొక్క ప్రమేయంతో జరిగిందని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున తండా వాసులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై ధర్నా చేసేందుకు ప్రయత్నిస్తుండగా సీఐ విష్ణుష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు రాజు హత్యకు సంబంధించి విచారణ చేపడుతున్నామని, దుండుగులను గుర్తించి శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో తండా వాసులు విరమించుకున్నారు. మృతుడు రాజు హత్య కేసుకు సంబంధించి రాజు భార్యతో పాటు మరో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.


పోలీస్‌స్టేషన్ ఎదుట తండా వాసులు

## ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం

**జడ్చర్ల, నవంబరు 11, ప్రభాతవార్త:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని జడ్చర్ల మైనార్టీ గురుకుల బాయ్స్-1 పాఠశాలలో ప్రిన్సిపాల్ పారిజాతం ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ విద్యావ్యవస్థలో ఎన్నో రకాల సంస్కరణలు తీసుకొచ్చి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులకు ఉపన్యాసం, వివిధ రకాల క్రీడలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.


అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ పారిజాతం

## వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని స్వంత అన్నను హతమార్చిన తమ్ముడు

### -ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 11 ప్రభాతవార్త:** తోడ బుట్టిన అన్న భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాకుండా అడ్డుగా ఉన్న తన అన్నను హతమార్చాడు ఓ తమ్ముడు. ఈ ఘటన నార్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం రాళ్ల చెరువు తండాలో శనివారం రాత్రతి చోటు చేసుకోగా సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య తెలిపిన వివరాల ప్రకారంరాళ్ల చెరువు తండాకు చెందిన శ్రీను(40),గోపాల్ సొంత అన్నదమ్ములు. ఈ క్రమంలో గోపాల్ తన అన్న భార్య అయిన శాంతితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తన అన్న శ్రీనుకు తెలిసి వారిద్దరిని మందలించాడు. దీంతో తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా శ్రీనును ఎలాగైనా హత్య చేయాలని పథకం వేశారు. శనివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న శ్రీను తలపై కర్రతో బాది హతమార్చాడు. అనంతరం అదే తండాలో ఉన్న అత్తగారి ఇంటి ముందుమృతదేహన్ని పడేసివెళ్తుండటం గ్రామస్తులు చూసిపోలీసులకు సమాచార మిచ్చారు. తిమ్మాజిపేటపోలీసులు అక్కడికి చేరుకొనిమృతదేహన్నిజడ్చర్లఆసుపత్రిలోనిమార్చురీకి తరలించారు. గోపాల్,మృతురాలి భార్య శాంతి, తల్లిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


## అయ్యప్ప స్వామి మాలాధారణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 11 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మణికంఠ సన్నిధానంలో 30 మంది యువకులు సుదర్శన్ గురుస్వామి ఆధ్వర్యంలో అచ్చంపేట పరిధిలోని శ్రీశైల ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో అయ్యప్ప మాల ధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ గురుస్వామి మాట్లాడుతూ 41 రోజులు నియమ నిష్టలతో ప్రత్యేకదీక్ష చేస్తూ ప్రతిరోజు నాగర్‌కర్నూల్ అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో స్వాములకు అన్నదాన ప్రసాదం అందుబాటులో ఉన్నట్లు గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వెంకటయ్య,గోపి,కోట్ర శేఖర్, శివ,శ్రీధర్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు11 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులనుఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 51 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

◆ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ జాన్ వేస్లీ


ప్రతినిధుల మహాసభలో మాట్లాడుతున్న టీ సాగర్

**వీపనగండ్ల నవంబరు 11 ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వెస్లీ సాగర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ నరసింహనగర్ లో వనపర్తి సిపిఎం పార్టీ జిల్లా 3వ ప్రతినిధుల సభ సోమవారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ప్రారంభానికి ముందుగా పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎం రాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అమరవీరుల చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాన్ వెస్లీ సాగర్ మాట్లాడారు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేస్తూ ప్రజా సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ, ఉపాధి రంగానికి నిర్వీర్యం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దానికై ఉద్యమించాలని అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతూ, ప్రజలలో అలజడులు సృష్టిస్తూ, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్న అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, అదే విధంగా అభ్యుదయవాదులపై నిర్బంధాలు విధిస్తూ, ప్రశ్నించే గొంతుకులను అణగదొక్కుతు, నియంతృత్వ విధానాలను అవలంబిస్తుందని, దానికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని, ధరణి పేరుతో భూమాత పథకం తీసుకొచ్చి, భూ సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూనే ఉంది కానీ పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. రైతుల రుణమాఫీ ప్రతి రైతుకు నేటి వరకు పూర్తిగా అందలేదని, వెంటనే రుణమాఫీ ప్రతి ఒక్కరికి అందించాలని, రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలలో జమచేయాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, కృష్ణా నది తీర ప్రాంతాలలోని, సాగునీటి ప్రాజెక్టు లిఫ్టులను పునరుద్ధరించి, సాగునీరుఅందించాలని అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలపై ప్రతికార్యకర్త పోరాటం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు భూపాల్, వెంకట్రాములు, జిల్లా కార్యదర్శిఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మేకల ఆంజనేయులు, బాల్ రెడ్డి, లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బూత్, మండల కమిటీలు పూర్తి చేయాలి


బిజెపి సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్‌రెడ్డి

**వనపర్తి టౌన్ నవంబరు11 ప్రభాతవార్త:** మండల స్థాయిలో సంస్థాగత, స్థానిక ఎన్నికలపై వర్క్ షాపును ఈనెల 15 లోపు పూర్తి చేసుకోవాలని బిజెపి సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్స్‌లో భారతీయ జనతా పార్టీ వనపర్తి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల నిర్వహణపై వర్క్ షాప్ 2024 జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..మండల స్థాయిలో సంస్థాగత,స్థానిక ఎన్నికలపై వర్క్ షాపును ఈనెల 15 లోపు పూర్తి చేసుకోవాలని పార్టీ నియమావళి ప్రకారం 200 సభ్యత్వంతో అర్హత సాధించిన ప్రతి పోలింగ్ బూత్ లో ఇరవై ఒక్క మందితో పోలింగ్ బూత్ కమిటీ నియమించాలని అన్నారు. కమిటీలో మహిళలు ఎస్సీ ఎస్టీ వర్గాలు తప్పనిసరి ఉండాలని పోలింగ్ బూత్ లో ఇద్దరు క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండాలని పేర్కొన్నారు. 25 తేదీ లోపు మండల కమిటీ ఎన్నిక జరగాలని మండలంలోని 75 శాతం పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేసుకుంటేనే మండల కమిటీ ఎన్నికకు అర్హత వస్తుందని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదులో వనపర్తి అసెంబ్లీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గం తర్వాత స్థానంలో ఉందని,పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటేసిన 63000 మంది ఓటర్లలో ప్రతి రెండవ ఓటర్ను పార్టీ సభ్యుడిగా నమోదు చేయించడం జరిగిందని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికలలో కాషాయ జండా ఎగిరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్వ ఇన్చార్జి వేముల నరేందర్ రావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి, వెంకట్ రెడ్డి ,జిల్లా సభ్యత్వ కన్వీనర్ మాజీ జడ్పీ చైర్మన్ ఆర్‌లోకనాథ్ రెడ్డి ,అసెంబ్లీ సభ్యత్వ ఇన్చార్జి మున్నూరు రవీందర్ ,బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ,బి శ్రీశైలం,జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి ,ఉపాధ్యక్షులుఏ సుమిత్రమ్మ,ఏసీతారాములు ,ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, కార్యదర్శులు ఎం చెన్నయ్య,కేశివారెడ్డి, బీరాము ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ,యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధికదిరే మధు,జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ,మణివర్ధన్ సాగర్,మహిళా మోర్చామాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన,మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని,రాధా,రాఘవేందర్ గౌడ్, గంధం ప్రవీణ్,రాజశేఖర్‌గౌడ్,మండల అధ్యక్షులు బచ్చు రాము,సంద వెంకటేష్ ,కంచి ఆంజనేయులు,నారాయణ ,అజయ్ గౌడ్ ,కావలి తిరుపతయ్య ,విష్ణువర్ధన్ ,యువ మోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు సూగూరు రాము ,మామిళ్ళపల్లి రాయన్న పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్‌రెడ్డి

# డబుల్ బెడ్రూమ్ వాసుల సమస్యలు పరిష్కరించాలి

**వనపర్తి టౌన్ నవంబరు11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట పైన ఉన్న డబుల్ బెడ్రూమ్ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. డబల్ బెడ్ రూమ్ వాసులు గత సంవత్సరకాలం పైగా డబల్ బెడ్ రూమ్ గృహాలలో నివాసం ఉంటున్నారు అప్పటి నుంచి అక్కడ నెలకొన్న సమస్యలను మున్సిపాలిటీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన మా సమస్యలు పరిష్కారం అవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.డబుల్ బెడ్ రూమ్ నివాసితులకు నీటి సమస్య చాలా దారుణంగా ఉందనీ, ప్రతిరోజు రావలసిన నీరు ఏ రోజు వస్తుందో ఏ రోజు రావట్లేదో తెలియక నివాసితులు ఆ గమ్య గోచర దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. బీసీ హాస్టల్ నుంచి పీర్లగుట్ట ఘాట్‌రోడ్ నందు మూల మలుపులలో వర్షాకాలంలో మట్టితో కురుకుపోయి వాహనదారులు స్కిడ్ అయి ప్రమాదాలకు గురి అవుతున్నారనీ, రాతి వేళలో ఘాట్ రోడ్లో విద్యుత్ దీపాలు లేక వాహనాల రాకపోకలకు, పాదాచారులకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనీ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 8 బ్లాక్ నుండి 13 బ్లాక్ వరకు సిసిరోడ్ లేని కారణంగా మట్టి కొట్టుకుపోయి గోతులు ఏర్పడి ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితి ఉందని, విద్యుత్ ట్రాన్స్ఫారం చుట్టూ ఫెన్సింగ్ లేకపిల్లలకి సమీప నివసితులకు ప్రమాదకరంగా మారిందని అన్నారు. డ్రై డే, ఫ్రైడే కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదనీ పై విషయాలను మున్సిపల్ కమిషనర్, చైర్మెన్ కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదనీ, సమస్యలు పరిష్కరించి, న్యాయం చేయాలని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రాల రమేష్, రఘు, చంద్రమోళి, నరేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న పీర్ల గుట్ట డబల్ బెడ్ రూమ్ వాసులు

# విద్య అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం చేసిన కృషి ఎనలేనిది

● కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, నవంబరు 11 ప్రభాతవార్త:** దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి ఎనలేనిదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,పట్టణ మాజీ సర్పంచ్ బృంగిఆనంద్ కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారం మైనారిటి వెల్ఫేర్ డే తోపాటు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికలగురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బృంగి ఆనంద్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గురుకుల పాఠశాల విద్యార్థులు చక్కగా అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకంటే ముందు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీను ముఖ్య అతిథులు వీక్షించారు. అనంతరం చదువులో ఉన్నత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కిరణ్మయి బహుమతులు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్, షేక్ ఏజాస్, గోరటి శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రూపరాణి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ నాయకులు మసూద్, రేష్మాబేగం, రెహానా బేగం తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**మక్తల్,నవంబరు 11 ప్రభాతవార్త:** ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో స్ఫూర్తి హై జంప్‌లో ప్రథమ స్థానం, అనూష 400 మీటర్లు ప్రథమస్థానం, తేజస్విని 600 మీటర్లు ప్రథమస్థానం, మాధవి లాంగ్ జంప్ ప్రథమ స్థానం (మహాత్మా జ్యోతిపూలె బాలికల పాఠశాల, మక్తల్), బాలుర విభాగంలో రఘుపతి 400 మీటర్లు రెండో స్థానం (ఎంజెపి బాలుర స్కూల్స్, మక్తల్)లో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ జగదీష్ తెలిపారు. ఈనెల 15న ఖమ్మంలో 68వతెలంగాణ స్కూల్ గేమ్స్‌లో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈసందర్భంగాసోమవారం వీరిని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## నిందితుడికి జైలుశిక్ష

**మక్తల్,నవంబరు 11 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మోసం చేసి గర్భవతిని చేసిన నిందితుడు గుండ్ల అశోక్ (34)కు 21 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 21 వేల జరిమానా విధిస్తూ నారాయణపేట జిల్లా కోర్టు జడ్జి ఎండి రఫీ సోమవారం తుది తీర్పును వెల్లడించినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. బాధితురాలికి రూ.ఐదు లక్షల పరిహారం అందజేయాలని తుది తీర్పులో వెల్లడించినట్లు ఆయన తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఇంటర్ చదువుతున్న మైనర్ బాలిక సెలవుల్లో తమ పొలం వద్ద పని చేస్తుండగా నిందితుడైన గుండ్ల అశోక్ పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి బాధితురాలిపై పలుమార్లు బలవంతంగా అత్యాచారం చేసినట్లు బాధితురాలి తండ్రి 30.11.2020న పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించగా అప్పటికి 7 నెలల గర్భవతి అని తేలడంతో అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సోమవారం తుది తీర్పు వెల్లడైనట్లు డీఎస్పీ తెలిపారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**దేవరకద్ర,నవంబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్‌లో సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డికి యువజన కాంగ్రేస్ నాయకుడు చందూగౌడ్ ఘనంగా సన్మానించారు. గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేకు చందూగౌడ్ పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘ రికార్డుల అప్పగింత

**బిజినపల్లి,నవంబరు11 ప్రభాతవార్త:** బిజినపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రికార్డులను జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో అప్పజెప్పినట్లు సోమవారం అధ్యక్ష, కార్యదర్శులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీన జిల్లా మత్స్యశాఖ అధికారి సంఘానికి సంబంధించిన రికార్డులు కోరడంతో క్యాష్‌బుక్ మినిట్స్‌బుక్, పాస్‌బుక్, ఆడిట్ రిపోర్ట్సు చెరువులకు కట్టిన రకం రిపోర్టు అందజేసినట్లు వివరించారు. రికార్డులు అందించిన వారిలో తుమ్మల అల్లోజీ, గంగనమోని తిరుపతయ్య, కంపిండ్ల పర్వతాలు, చిరంజీవి ఉన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీలో ముగ్గురికి స్థానం

**అమరచింత నవంబరు11 ప్రభాతవార్త:** సిపిఎం జిల్లా మూడవ మహాసభలు వనపర్తి జిల్లా లోన విపనగండ్ల మండల కేంద్రంలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా మహాసభలో సోమవారం జిల్లా సిపిఎంకమిటీలో అమరచింత పట్టణానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, బి వెంకటేష్, ఆర్ఎన్ రమేష్ లకు జిల్లా కమిటీలో స్థానం దక్కింది. సిపిఎం జిల్లా కమిటీ లో స్థానం కల్పించిన రాష్ట్ర జిల్లా సిపిఎం కమిటీలకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా సిఐటియు ,ఎస్ఎఫ్ఐ ,కెవిపిఎస్, సిపిఎం,బీడీ కార్మిక సంఘం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ హమాలీ సంఘం హర్షం వ్యక్తం చేశారు.

## నేడు మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన

**వెల్దండ, నవంబరు 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి పర్యటిస్తున్నట్లు ఎంఈఓ చంద్రుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వసతి గృహలు,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. సకాలంలో సంబంధిత అధికారులు,వసతి గృహల వార్డెన్‌లు అందుబాటులో ఉండాలన్నారు.

## అధికారులపై దాడిచేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**ఇటిక్యాల,నవంబరు11 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం మధ్యాహ్నం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ నరెందర్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐ భీమ్‌సేన్‌రావు, కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఇతర శాఖల అధికారులపై దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మూడేండ్లుగాలో ఓల్టేజీ సమస్య..

**- ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు**

**- వట్టెం ప్రశాంత్‌నగర్‌కాలనీవాసులు ఆవేదన**

**బిజినేపల్లి, నవంబరు11, ప్రభాతవార్త:** గత మూడేండ్లుగా లో ఓల్టేజీ సమస్యతో నానా ఇబ్బందులు పడుతున్నామని వట్టెం గ్రామ ప్రశాంత్‌నగర్ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ పరిధిలో గృహ అవసరాలకు కాకుండా వ్యవసాయ అవసరాలకు అక్రమంగా కరెంట్ ఉపయోగిస్తున్నందునా లో ఓల్టేజీ సమస్యల వస్తుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇండ్లలో చిన్న పిల్లలు, వృద్ధులు మధ్యాహ్నం వేళ ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఇదే విషయమై గతంలో రెండుమూడుసార్లు ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఆ సమయానికి ఏదో సర్దిచెప్పి పంపిస్తున్నారు తప్పాసమస్య మాత్రంపరిష్కారం కావడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని లేని ఎడల కాలనీవాసులు ఆందోళన చేపడుతామని చెబుతున్నారు.

## ధాన్యం కొనుగోలుకు కొర్రిలు

**కల్వకుర్తి, నవంబరు 11 ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతం 14 దాటితే ధాన్యం తీసుకోవడం లేదు అని, ప్యాడి క్లీనర్ మిషన్ తో ధాన్యం పొతం చెయ్యాలని కొర్రిలు పెడుతున్నారని రైతులు ఆందోళన చేస్తున్నారు. అదే కాకుండా ధాన్యంఆరబోయడానికి కవర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో లేవని దీనివల్ల తూకం వేసే సమయంలో ధాన్యం మొత్తం నేల పాలు అవుతుందని రైతులు వాపోతున్నారు. అకాల వర్షం వస్తే ధాన్యం తడిసి పొవడంతోఆర్థికంగా దెబ్బతింటామని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ధాన్యంకొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులులేకుండాచర్యలుతీసుకోవాలనిరైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మౌలానా సేవలు మరువలేనివి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్




అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 11 ప్రభాతవార్త :** భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగానికి చేసిన మరువలేనివని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పుస్కరించుకుని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వము ప్రతి సంవత్సరం నవంబర్ 11న మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదని అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టతకు ఆయన ఎంతో కృషి చేశారని ఆమె అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**కల్వకుర్తిరూరల్, నవంబరు 11 ప్రభాతవార్త:** దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని రెయిన్‌బో స్టార్ ప్లే స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైదా అరీబా తన్వీర్ పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలానా అబ్బుల్ కలాం ఆజాద్ విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**అడ్డాకుల,నవంబరు 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి స్వతంత్ర సమరయోధుడు మౌలానా అబ్బుల్ కలాం ఆజాద్ 135 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, రాములు, మదనపురం మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, దశరథరెడ్డి, క్యాసని శ్రీనివాసులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫి అహ్మద్, వర్నె మాజీ సర్పంచ్ బంగారయ్య, వేఘనాథ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాల్‌రాజ్, జగదీష్‌చారి, రంగారెడ్డి, ఎండి ఖుద్దుస్, ఎండి ఇక్బాల్‌సాబ్, ఎండి నసీరొద్దిన్,జాఫర్, ఉప్పరిశేఖర్, జిల్లాసోషల్ మీడియా కో ఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు అజహర్, వాకిటి నాగరాజు,సామెల్, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు నవంబరు 11 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు భారత రత్న తొలి విద్య శాఖ మంత్రి డా.మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్, ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యశాఖ మంత్రిగా విద్య అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప మహానుభావుడు స్వాతంత్ర్య సమరయోధుడు,డాక్టర్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయ సాధన కోసం వారి స్ఫూర్తిగా పని చేయాలని ప్రతి ఒక్కరికి పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అమెర్, ఇర్ఫాన్, మొయిన్, తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల నవంబరు 11 ప్రభాతవార్త :** మౌలానా అబ్దుల్ కలాం అజాద్ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు.మౌలానా అబ్దుల్ కలాం జన్మదినం, జాతీయ విద్యాదినోత్సవం జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ పార్వతి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం అజాద్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మౌలానా అబ్దుల్ కలాం అజాద్ భారత తొలి విద్యా మంత్రి అన్నారు. ఆయన విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి హృదయ రాజు,స్థానిక కాంగ్రెస్ నాయకులు మధుసుధన్ బాబు, ఇసాక్,బీఆర్ఎస్ నాయకులు, నాగర్ దొడ్డి వెంకట్ రాములు,అతీక్ ఉర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతి గర్వించదగ్గ నాయకుడు

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉన్నత శిఖరాలకు చేర్చిన గొప్ప మార్గదర్శి అని, విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, నేటి విద్యా వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే నాడు ఆయన చేసిన కృషి ఫలితమే అని పేర్కొన్నారు. గాంధీజి స్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, గాంధీజీ ఆశయాలకు ఆయన కట్టుబడి ఉన్నారన్నారు. 1923వ సంవత్సరం తన 25వ ఏట భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి అతి పిన్న వయసులోనే అధ్యక్షుడుగా చరిత్ర సృష్టించారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పి వెంకటేష్, జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ సాయిబాబా, ఫయీమ్, సిజె బెనహర్, అజ్మత్ అలీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించాలి : జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్,నవంబరు 11 ప్రభాతవార్త:** విద్యార్థుల శక్తి సామర్థ్యాలు, మేధాశక్తిని పెంపొందించేందుకు విద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జిల్లాలోని ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విజిట్ రిపోర్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల విజిట్లు తక్కువ ఉండటం, రిపోర్టులు సమర్పించకపోడానికి గల కారణాలను ఆమె అడిగారు. ప్రతినెలా నిర్వహించే విద్యాశాఖ సమావేశానికి సంబంధించిన పూర్తి నివేదికలను సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారి సామర్థ్యాలను పెంచేందుకుఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఎఫ్ఎల్ఎన్, వర్క్‌బుక్ అలైన్మెంట్, జాలి ఫోనిక్ అమలు, న్యాస్ అంశాల గురించి విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, విద్యాసాగర్, ఎంఈఓలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్,నవంబరు 11 ప్రభాతవార్త:** మండలంలోని లింగంపల్లి గ్రామం భాగ్యలక్ష్మి మిల్ సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే పర్ణికరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సహకరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశాయిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నారాయణపేట టౌన్,నవంబరు11 ప్రభాతవార్త:** మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో సోమవారం సింగిల్‌విండో అధ్యక్షులు పుట్టి ఈదప్ప వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలన్నారు. ప్రైవేట్ షాపుల్లో అమ్మి నష్టపోరాదన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శరణ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఖాజామియా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఖాజామియా, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆనంద్, వెంకటప్ప, చాకలి మల్లప్ప, లాలప్ప, బొంబాయి రాములు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లాలు, ప్రభాస్, హనుమంతు, కరుణాకర్‌రెడ్డి, గోవిందు, సాయిలు, లాలప్ప తదితరులు ఉన్నారు.

## ఇంటింటి సమగ్ర సర్వేను పరిశీలించిన తహసీల్దార్

**ఇటిక్యాల,నవంబరు 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కులగణన సర్వే నిర్వహిస్తుండగా సోమవారం మూడవ రోజు గ్రామాలలో ఎన్యుమరేటర్లు సర్వేను నిర్వహిస్తున్నారు.సోమవారం ఎంపిడిఓ మహ్మద్ హజార్ మోహియుద్దీన్ కోదండపురం గ్రామంలో జరిగిన సర్వేను పర్యవేక్షించారు. అలాగే తహసిల్దార్ నరెందర్ సాతరన్ల గ్రామంలో జరిగిన సమగ్ర సర్వేను పరిశీలించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం సమగ్ర సర్వే ప్రొఫార్మాలో 6వ కాలం మార్చడం వల్ల సర్వే చేసే ప్రొఫార్మా పూర్తి స్థాయిలో సర్వే చేసే ఎన్యుమరేటర్లకు అందలేదు. రెండు రోజులపాటు రోజువారిగా ప్రొఫార్మాలు అందజేయగా సోమవారం 3 రోజులకు సంబంధించిన సమగ్ర సర్వే ప్రొఫార్మాలను ఎన్యుమరేటర్లకు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ మహమ్మద్ ఆజార్ మొహియుద్దిన్ తెలిపారు.

# కళ్యాణం.. కమనీయం

- గోవింద నామస్మరణ మార్మోగిన వెంకన్న ఆలయం
- భక్తి పారవశ్యంతో తరించిన భక్తులు



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

**బిజినపల్లి,నవంబరు 11 ప్రభాతవార్త:** పాలెం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం సోమవారం గోవింద నామ స్మరణతో మారుమోగింది. శ్రీఅలుమేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం కనులారా చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణతో వెంకన్న ఆలయం మారుమోగింది. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులు కొరవి రామానుజాచార్యులు మంత్రోఛ్చారణ మధ్య స్వామివారు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యావచనం,రక్షాబంధనం యజ్ఞోపవీతధారణ,మధుపర్కం, కన్యాదానం, మాంగల్యధారణం, మాలమార్పిడి, తలంబ్రాలు వారనం మాయురం,ఆశీర్వాదం, తీర్థప్రసాదాలగోష్టి, వేదమంత్రోచ్ఛరణాల మధ్య,బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా నిర్వహించారు.మహాహారతితో కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు.శ్రీవారి కళ్యాణంలో భక్తులు పారవశ్యంతో తరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంత్, చక్రపాణి, శుక్లా, ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ రంగారావు, ఆలయ సిబ్బంది బాబయ్య భక్తులు బీరయ్య, జగదీశ్వర్, వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బంది అనుమతి లేనిదే సెలవు తీసుకోరాదు

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



కుటుంబ సర్వేపై అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి నవంబరు 11 ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది అనుమతి లేనిదే సెలవు తీసుకోడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో కుటుంబ సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తి చేసిన ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎన్యుమరేటర్ బ్లాక్‌కు ఒక ఏన్యుమరెటర్ ఖచ్చితంగా ఉండే విధంగా చూడాలని సి.పి.ఒ ను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1324ఈ.బిలుగా గుర్తించడం జరిగిందని, ఇందులో 1,54,793 కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ప్రతి ఈ.బి కి ఒక ఎన్యుమరెటర్‌ను నియమించినట్లు సి.పి.ఒ భూపాల్‌రెడ్డి వివరించారు.సోమవారం సాయంత్రం వరకు 30,517 కుటుంబాల సర్వే పూర్తి అయింది.ఇందులొ గ్రామీణ ప్రాంతంలో మొత్తం 23,742 కుటుంబాలు కాగా మున్సిపాలిటీల్లో 6775 కుటుంబాలను సర్వే చేయడం పూర్తి చేసినట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ ప్రతి ఎన్యుమరెటర్ రోజుకు కనీసం 10 కుటుంబాలు సర్వే పూర్తి చేయాలని, తన అనుమతి లేకుండా ఎన్యూమరెటర్లు సెలవు పై వెళ్ళడానికి వీలు లేదని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, సి.పి.ఒ భూపాల్ రెడ్డి, సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, ఏ.ఒ భాను ప్రకాష్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

- తల్లిదండ్రులు ఆడపిల్లలను ఉన్నతమైన చదువులు చదివించాలి
- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,నవంబరు 11 ప్రభాతవార్త:** నిరుపేదలను అన్ని రంగాలలో ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పర్ణికరెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రాంతాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పర్ణికరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను అన్ని రంగాల్లో ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంతోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు.తల్లిదండ్రులు ఆడపిల్లలను ఉన్నతమైన చదువులు చదివించాలని బాల్య వివాహాలను చేయరాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో నియోజకవర్గం అభివృద్ధికి బాటలో ముందుకు సాగుతుందన్నారు. పట్టణంతో పాటు ఆయా మండలాల లబ్ధిదారులకు గాను 287 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు లబ్దిదారులు ఉన్నారు.

# క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

- అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ
- జోనల్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే




మాట్లాడుతున్న డా. చిక్కుడు వంశీకృష్ణ

**లింగాల,నవంబరు 11 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని సాంఘిక గురుకుల పాఠశాల, కళాశాలలో 10వ జోనల్ క్రీడలు నిర్వహించారు. ఉమ్మడిజిల్లాలోని వీపనగండ్ల, దేవరకద్ర, పెద్దకొత్తపల్లి, లింగాల, జెపినగర్, మదనపూర్, ఇటిక్యాల,అయిజ,గద్వాల, బాలానగర్, అచ్చంపేట,దామరగిద్ద, బిజినపల్లి మండలాలకు చెందిన 13 గురుకుల బాలుర పాఠశాల, కళాశాలకు చెందిన 1105 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. జోనల్ క్రీడలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతోశరీర దారుఢ్యం, జ్ఞానం పెరుగుతుందని, క్రీడల వల్ల ఉద్యోగాలకు వెళ్లినప్పుడు కూడా రిజర్వేషన్ వస్తాయన్నారు. క్రీడాకారులు క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకుని క్రీడల్లో మెళకువలను నేర్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. అంతకు ముందుజ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అండర్ 17,19వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డి, టెన్నికాయిట్, చెస్,క్యారమ్స్,ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ 100,200, 400, 800,1500,3000 మీటర్లు,షాట్‌పుట్, డిస్కస్‌త్రో, లాంగ్ జంప్, హైజంప్,అండర్ 14, కబడ్డి, ఖోఖో, టెన్నిస్ కాయిట్, క్యారమ్స్,చెస్, అథ్లెటిక్స్,అండర్ 14,100,200, 400,600, షాట్‌పుట్, డిస్కస్,లాంగ్ జంప్, హైజంప్ క్రీడల పోటీలను నిర్వహించారు.విద్యార్థులు చేస్తున్న నృత్యాలు పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలస్వామి, జోనల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు, ఎంపిడిఓ ఆంజనేయులు,25 మంది పీఈటీ, పిడిలు, కొత్త నాగేశ్వర్ రావు, పూజారి వెంకటయ్య, నారాయణగౌడ్, లక్ష్మన్‌నాయక్, ఉల్లం గొండ రాజు, ఇందిరమ్మ, శ్రీనివవాస్ రాథోడ్, విజయ లక్ష్మి, రాజు పాల్గొన్నారు.




క్రీడా మైదానంలో మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న విద్యార్థులు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప
- ఇటిక్యాల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి




ఇటిక్యాల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాదికారి

**ఇటిక్యాల,నవంబరు 11 ప్రభాతవార్త:** ఇటిక్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచేందుకు సిబ్బంది పని చేయాలని కాన్పుల సంఖ్య పెంచుకుంటే 24 గంటలు ఆసుపత్రిగా ఉన్న డెలివరీల సంఖ్య పెంచడం లేదని అలా జరిగితే ఆసుపత్రి సమయాన్ని 12 గంటల ఆసుపత్రిగా మార్చడం మేలని జిల్లా వైద్యాధికారి డా.సిద్ధప్ప సిబ్బందికి సూచించారు. సోమవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి డా.సిద్ధప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రికార్డులు, వ్యాక్సిన్ గది, యునాని గదిని కూడా పరిశీలించారు. అదేవిధంగా సోమవారం కావడంతో ఆసుపత్రిలో ఏఎన్సిడేను ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ఓపి రిజిస్ట్రేషన్ పేర్ల నమోదును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు 100% అమలయ్యేలా పని చేయాలని 102 అంబులెన్స్‌లను అన్ని గ్రామాలకు వెళ్ళేటట్లు చూడాలని సూచించారు. టిబి, కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలు కూడా సర్వేచేపట్టాలని అలాగే ఇబ్బందికరమైన గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్స అందించాలన్నారు. సిబ్బంది సెలవులో ఎవరు ఉన్నారని వారి సమాచారాన్ని ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది ఫోన్ ద్వారా సమా చారం అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పనిచేసే ఏఎన్ఎంల వారి ఆరోగ్య ఉప కేంద్రాల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మాత శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డా. ప్రసూనరాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రిజ్వానతస్నీర్, డిడిఓరామాంజనేయులు, పిహెచ్ ఎన్ సత్యమ్మ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి



**వెల్దండ, నవంబరు 11 ప్రభాతవార్త:** పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒకవరమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన సరోజ పేరిట మంజూరైన రూ.16వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కుటుంబ సభ్యులు సాయిబాబాకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు.

# వడ్లు కొనేది ఇంకెప్పుడు?

- పాలమూరు ఎంపి డికె అరుణ



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**మక్తల్,నవంబరు11 ప్రభాతవార్త:** జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నప్పటికి ఇప్పటివరకు ఒక్క వడ్ల గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంకెప్పుడు రైతులు పండించిన వడ్లను కొంటారని పాలమూరు ఎంపి డికె అరుణ ధ్వజమెత్తారు. మక్తల్ మండలంలోని జక్లేర్‌లో పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె సందర్శించి,అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్లను కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆమె అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకుకనీస సౌకర్యాలు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి వడ్లను కొనుగోలుచేయాలని, లేని పక్షంలోప్రభుత్వంపై రైతుల పక్షాన పోరాడతామని ఆమె అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగూరావు నామాజీ, పి. శ్రీనివాస్, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, జి. బలరాంరెడ్డి, కర్నెస్వామి, జక్లేర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు..

- బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ

**జడ్చర్ల, నవంబరు 11, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని శ్రీరాంనగర్‌కు చెందిన పోలే ఉషయ్య, రిటైర్డ్ ఎస్‌టీవో తుడుం వెంకటయ్య అనారోగ్యం కారణాలతో మణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. అధైర్య పడొద్దని మనోధైర్యం చెప్పారు. వెంకటయ్య కుమారుడు భరత్‌కుమార్‌ను లక్ష్మారెడ్డి ఓదార్చారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకుడు దర్శన్ అనారోగ్యంతో బాధపడుతుండగా లక్ష్మారెడ్డి కలిసి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, పార్టీ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, పుష్పలత, నాయకులు నాగిరెడ్డి, ఇమ్ము, శ్రీకాంత్, సూరి, శాగ శ్రీను ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమమే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

**కల్వకుర్తి, నవంబరు11 ప్రభాతవార్త:** విద్యుత్ ఉద్యోగుల సంక్షేమమే ఐఎన్‌టీయూసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం లక్ష్యమని ఐఎన్‌టీయూసీ ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు వరప్రసాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ చారిలు పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే విద్యుత్ ఉద్యోగుల ఐఎన్‌టీయూసీ ఎన్నికలకు కల్వకుర్తి నుంచి భారీగా తరలి వెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం ఐఎన్‌టీయూసీ అని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు చంద్రశేఖర్, సబ్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్, సబ్ డివిజన్ కార్యదర్శి కేశవులు,లైన్ ఇన్స్పెక్టర్ రాజు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 9.53 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివవేత

**నారాయణపేట టౌన్,నవంబరు11 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డులో దామరగిద్ద మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కె.శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన 7.32 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, యాద్గిరి రూట్లో కె.చంద్రప్ప జాజాపూర్‌కి చెందిన వ్యక్తి 2.21 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న వాటిని టాస్క్‌ఫోర్స్,నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి డిటి పంచనామా అనంతరం ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలి

**వనపర్తి టౌన్ నవంబరు11 ప్రభాతవార్త:** రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో పీపీసీ లలో ధాన్యం కొనుగోళ్ళ అంశంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.గన్నీ బ్యాగులు, తూకలు, డిజిటల్ కాలిబర్ మీటర్లు అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిఎం వై పీ రమేష్, డిసిఎస్ఓ కాశీవిశ్వనాథ్, వ్యవసాయాధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, డిసీఓ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్,నవంబరు11 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు.కాగా,ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెంషాలం ఆర్‌డిఓ రాంచందర్ నాయక్, ఏఓ జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పరిశీలించిన డీఎస్పీ

**నారాయణపేట టౌన్,నవంబరు 11 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం నారాయణపేట సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 5 మందితో ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.